## శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు



**నిజాంపేట్ ఏప్రిల్ 19 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవము పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ప్రసాద్ రాయుడు, విజయ్, చౌదరి, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ)**:ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు., ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుండడంతో తలసేమియా,ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని, రక్త దాతలు ముందుకు వచ్రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని,అన్ని దానంల కన్న రక్త దానం గొప్పది అని,రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడండి అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రమాదం జరిగినప్పుడు,ప్రసవ సమయంలో, అనారోగ్యం పాలైనప్పుడు రక్తం అవసరం చాలా ఉంటుందన్నారు. రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని సార్లు రక్తదానం చేసినా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఎవరు కూడా భయపడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని పీఏసి చైర్మన్ గాంధీ కోరారు.యువతలో స్ఫూర్తిని నింపేలా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ప్రతినిధుల ను పీఏసి చైర్మన్ గాంధీ ప్రత్యేకంగాఅభినందించారు.రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది.రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను పీఏసి చైర్మన్ గాంధీ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్,ఇబ్రహీం,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి,లక్ష్మీ నారాయణ,రమేష్, నిర్వాహకులు నవీన్,నగేష్, అజిత్,శివకుమార్ ,ప్రవీణ్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,నరేష్, రామకృష్ణ,సాయి,జమీల్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## బెంగాలీ పాటలకి అలరించిన సంగీత నృత్యాలు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో ఉత్తరన్ భంగియా సమాజ్ బెంగాలీ లు"పోలియా బైశాఖ్ " బెంగాలీ నూతన సంవత్సరం పండుగను నిర్వహించుకున్నారు.బెంగాలీ పాటలకి సంగీత నృత్యాలను ప్రదర్శించారు.బెంగాలీ ప్రజలు తమ సంస్కృతి సంప్రదాయాలను చాటుకున్నారు.పాత సంవత్సరాన్ని వీడి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు ఉత్తరన్ భంగియా సమాజం ప్రెసిడెంట్ డాక్టర్ చిరంజీత్ గజోష్ ఆధ్వర్యం లో కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.



# సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన!!

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- సన్న బియ్యం పంపిణీ సంచలన పథకం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని 46వ డివిజన్ పరిధిలోని సన్న బియ్యం లబ్ధిదారులు ఇంట్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి సహపంక్తి భోజనం చేశారు కలెక్టర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి పేద కుటుంబం కడుపు నింపాలనే ఆలోచనతో సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం..

- 53 యూనిట్ల రక్తం సేకరణ..
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా..





**కూకట్ పల్లి,ఏప్రిల్ 19(వార్తాప్రభ)**:ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు.రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,తెరల శ్రీనివాస్,దొంతుల అన్నయ్య,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి,లక్ష్మీ హరినాథ్,నారాయణ ,రమేష్,నిర్వాహకులు నవీన్,నగేష్,అజిత్, శివకుమార్,ప్రవీణ్,పబ్బ నరేష్,లింగ వేణుగోపాల్,సతీష్, రమాకాంత్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,నరేష్,రామకృష్ణ, సాయి,జమీల్,వెంకటరమణ టెంపుల్ ఛైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా,ఉప్పల రమేష్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ సైనికుల్లారా చలో వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలి రండి...

మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి,





**జవహర్ నగర్, ఏప్రిల్ 19:(వార్తా ప్రభ)**బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.సి.ఆర్ పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభ మేడ్చల్ నియోజక వర్గం స్థాయి సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ హాజరయ్యారు.స్థానిక శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి చామకూర మల్ల రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని . "చలో వరంగల్" రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వారు దిశా నిర్దేశం చేశారు.అనంతరం చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బి.అర్.ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, జిట్టా శ్రీవాణి, ఉద్యమకారులు సుధాకర్ చారీ,రెడ్డి శెట్టి మహేష్, బండకింద ప్రసాద్, శోభ రెడ్డి, బండి నవీన్ గౌడ్, సాదిక్, ముక్కెర సతీష్,12వ డివిజన్ అధ్యక్షులు దున్నపోతుల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు విజయ,లక్ష్మీ యాదవ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ బాబు, మరియు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు టీచర్ అన్నపూర్ణ రిటైర్మెంట్ సెలబ్రేషన్స్!!

- ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన సహచర టీచర్లు
- ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన అన్నపూర్ణ
- టీచర్ జాబ్ బాధ్యతతో కూడిన సేవ
- జిల్లా విద్యాధికారిణి మాధవి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు టీచర్ అన్నపూర్ణ రిటైర్మెంట్ సెలబ్రేషన్స్ శనివారం గోదావరిఖని అశోక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారిణి డి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు టీచర్ అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన అన్నపూర్ణ విద్యా సేవలు వెనకట్టలేనివని, ఎంతోమంది నేటితరం ఉపాధ్యాయులకు మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. టీచర్ జాబ్ బాధ్యతతో కూడిన సేవ అని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న స్కూల్ అసిస్టెంట్ ( ఫిజికల్ సైన్స్ టీచర్ ) భవానిని సైతం సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జింక మల్లేష్, ఉర్దూ మీడియం ప్రధాన ఉపాధ్యాయురాలు జి భవాని, ఉపాధ్యాయులు రమ, లక్ష్మణ్, మనోహర్, నరేష్, సంపత్ రావ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అద్దంకి దయాకర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ)**:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను శనివారం మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ బి సి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మీద పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కలివేముల మనోహర్,గుండె గణేష్ ముదిరాజ్,విజేందర్ సింగ్,పట్టాభిరామ్,కిరణ్ కుమార్ రెడ్డి, మన్య.సురేష్,ప్రభాకర్,నాగులు,శ్రీను పాపయ్య మన్యం,కె.ప్రసాద్, శీను,అప్పారావు,శివ,భాష అభిషేక్, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్

## సింగరేణిలో ఉపగ్రహ సాంకేతిక దినోత్సవం!!

- "ఆర్యభట్ట శాటిలైట్"కు 50 ఏళ్లు పూర్తి
- నవ భారత్ అభివృద్ధి టెక్నాలజీతోనే
- ప్రతి విద్యార్థి సాంకేతిక నైపుణ్యం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి
- సింగరేణి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి సెక్టార్ 2 పాఠశాలలో శనివారం ఉపగ్రహ సాంకేతిక దినోత్సవం (శాటిలైట్ టెక్నాలజీ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. "ఆర్యభట్ట శాటిలైట్" 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలను చేశారు. ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపరుచుకోవాలని, ఆసక్తిని కనబరచాలని అన్నారు. నవ భారత్ అభివృద్ధి టెక్నాలజీతోనే సాధ్యమని తెలిపారు. ఏప్రిల్ 19వ తేదీని భారతదేశంలో "శాటిలైట్ టెక్నాలజీ డే" గా జరుపుకుంటారు అని ఈ రోజున, 1975లో భారతదేశం ప్రయోగించిన మొదటి ఉపగ్రహం "ఆర్యభట్ట"ను గుర్తు చేసుకుంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు రాధిక, సుజాత, శ్రీలత, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో రామ్ రెడ్డి చికెన్ మార్ట్ శుభారంభం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రెడ్డి చికెన్ మార్ట్ ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాన్ని వినియోగదారులకు అందించి మంచి పేరును గడించాలన్నారు. మార్కెట్ లో ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో,యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్,సుమన్, కృష్ణ,శివ,వెంకటేష్,మధు, సాయి,రామ్ రెడ్డి చికెన్ షాప్ యాజమాన్యం శివ ముదిరాజ్,స్థానిక నేతలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ చే "ముకుంద జ్యువెలర్స్ షోరూం" శుభారంభం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (ప్రభప్రభ)**:హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు..ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గంగారాం లో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనియం అని,ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని,వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదీనాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను పీఏసి చైర్మన్ గాంధీ అభిలాషించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం,నరేందర్ బల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విశాఖలో వైసీపీ పరాజయం సంపూర్ణం

విశాఖలో వైసీపీకి రాజకీయంగా పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ జిల్లాలో మొత్తం అసెంబ్లీ సీట్లు ఎంపీ తో సహా వైసీపీ భారీ తేడాతో ఓటమి పాలు అయింది. అయినా సరే విశాఖ నగరాన్ని పాలించే మేయర్ పీఠం వైసీపీ చేతిలో ఉంది. దాంతో గత పది నెలలుగా వైసీపీ రాజకీయం చేస్తూ వచ్చింది.వైసీపీకి ఇపుడు ఉన్న ఆ ఏకైక అధికారం కూడా చేజారిపోయింది. టీడీపీ కూటమి పకడ్బందీగా వేసిన ఎత్తులతో వ్యూహాలతో వైసీపీ చిక్కుకుని చిత్తు అయింది జీవీఎంసీలో వైసీపీ మేయర్ సీటుని కోల్పోవడం స్వయంకృతం అని అంటున్నారు. నాయకులు అంతా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించారు.పార్టీకి బాధ్యులుగా ఉన్న వారు సైతం కూటమి దూకుడుని అడ్డుకోలేపోయారు. దిగ్గజ నేతలు సీనియర్లు ఉన్నా కూడా సీరియస్ గా అవిశ్వాసాన్ని తీసుకోలేదని అంటున్నారు. అందువల్లనే 74 మంది కార్పోరేటర్లను టీడీపీ కూటమి సంపాదించగలిగింది అని అంటున్నారు.ఇక 2021 ఎన్నికలలో వైసీపీ మొత్తం 98 మంది కార్పోరేటర్లకు గానూ 58 మందిని గెలిపించుకుని స్పష్టమైన ఆధిక్యతను సాధించింది. మరో ముగ్గురు ఇండిపెండ్ల మద్దతుతో కలుపుకుని వైసీపీ బలం 61 మందికి చేరింది. అయితే ఆ బలాన్ని ఇపుడు సగానికి సగం కోల్పోయినట్లుగా అవిశ్వాసానికి అనుకూలంగా పడిన ఓట్లు చెబుతున్నాయి.టీడీపీ నుంచి 2021లో 30 మంది గెలిస్తే ఒక కార్పోరేటర్ కరోనాతో చనిపోయారు. దానికి ఉప ఎన్నిక జరిగితే ఆ సీటుని వైసీపీ గెలుచుకుంది. అలా 29 మంది టీడీపీకి ఉంటే జనసేనకు 3, బీజేపీకి 1 ఉన్నారు. అంటే నిఖార్సుగా 33 మంది మాత్రమే కూటమికి జీవీఎంసీలో ఉన్న బలం అన్న మాట. మేయర్ మీద అవిశ్వాసం అంటే మూడింట రెండు వంతుల కార్పోరేటర్ల మద్దతు ఉండాలి. అంటే 74 మంది అన్న మాట.ఇంతకు ఇంత మంది కార్పోరేటర్లను కూడగట్టడం అంటే కూటమికి చాలా కష్టమైన టాస్క్ గానే ఉంది. కానీ వైసీపీ ఉదాశీనత నిర్లక్ష్యం కారణంగా ఒక్కొక్కరు కూటమి వైపుగా జారిపోతూ వచ్చారు. ఇంత జరిగినా అఖరి నిముషం దాకా కూటమికి గెలుపు నమ్మకం లేదు. ఎందుకంటే ఆ నంబర్ కాస్తా 72 దగ్గరే ఆగిపోయింది చివరిలో మరో ఇద్దరిని తీసుకుని కూటమి గెలుపు సాధించింది.అలా కూటమి ఎంతో వ్యూహంతో వ్యవహరిస్తే ముందే అన్ని అస్త్రాలను వదిలేసి వైసీపీ చతికిలపడి పోయింది. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ గా ఉన్న కురసాల కన్నబాబు కానీ వైసీపీ ఓటమిని అడ్డుకోలేకపోయారు. నిజంగా వైసీపీలో ఉన్న కీలక నేతలు తలచుకుంటే కూటమి భారీ లక్ష్యాన్ని ఇంత ఈజీగా చేదించేది కాదు అని అంటున్నారు.ఎక్కడైనా అధికార పార్టీ నుంచి ప్రలోభాలు ఉంటాయి. ఆపరేషన్ ఆకర్ష్ కూడా ప్రయోగిస్తారు. కానీ సగానికి సగం మంది కార్పోరేటర్లు తమకు టికెట్లు ఇచ్చి గెలిపించిన వైసీపీతో నాలుగేళ్ళ పాటు ఉండి చివరి ఏడాది వదిలేశారు అంటే ఆలోచించుకోవాల్సింది వైసీపీ నాయకత్వం అని అంటున్నారు.విశాఖ అంటేనే కూటమికి బలమున్న ప్రాంతం. అలాంటి చోట మేయర్ సీటుతో వైసీపీ ఉండడం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యవహారమే. ఆ ప్రాధాన్యతను ఆ అవసరాన్ని అర్థం చేసుకుని వైసీపీ నిలబెట్టుకోలేకపోయింది అని అంటున్నారు.కనీసం ఒక అరడజన్ మందిని వైసీపీ గేటు దాటకుండా ఆపినా అయిదేళ్ళ పాటూ మేయర్ సీటు వైసీపీ వద్దనే ఉండేదని అంటున్నారు. కానీ వైసీపీ స్థానిక నాయకత్వం చేష్టలుడిగి చోద్యం చూసిన తీరుతోనే ఇంతటి భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అంటున్నారు. వైసీపీలో అందరూ అగ్ర నేతలే. కానీ ఎవరికి వారుగానే ఉంటూ వచ్చారు రీజనల్ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు అందుకున్న కన్నబాబు తన వ్యూహాలను ఎక్కడా చూపించలేకపోయారు అన్న విమర్శలు వస్తున్నాయి.మొత్తం మీద చూస్తే విశాఖ జిల్లాలో వైసీపీకి ఉన్న ఏకైక అధికార కేంద్రాన్ని పోగొట్టుకుని పూర్తి ఓటమిని బహుమతిగా స్వీకరించింది అని అంటున్నారు ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే విశాఖ జిల్లాలో ఫ్యాన్ పార్టీ పునరుత్తేజం మీద ఆశలు వదులుకోవాల్సిందే అని అంటున్నారు.

## వైభవంగా వైవీబీ కుమార్తె వివాహం



కంకిపాడు ఏప్రిల్ 19 (వార్తా ప్రభ, ప్రతినిధి) మండల కేంద్రమైన కంకిపాడు అయాన ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ కుమార్తె స్నేహ రాజేష్ ల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, సుజనా చౌదరి, బుచ్చయ్య చౌదరి, చింతమనేని ప్రభాకర్, బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ, టిడిపి నాయకులు నన్నపనేని రాజకుమారి, రవీంద్ర, గొట్టి పరి శివరామకృష్ణ పలువురు కూటమి నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బాలల లోకం స్వర్గము



ఇంటిలో తల్లిదండ్రులు
బడిలోన గురుదేవులు
ఇదే బాలల లోకము
అదే తలపించు నాకము
వస్తువులతో ఆటలు
తాతయ్య చెప్పు కథలు
ఇదే బాలల లోకము
పరికింప బహు అందము
సున్నితమైన హృదయాలు
మధురమైన భావాలు
చిన్నారుల తలంపులు
చూడ ఆణిముత్యాలు
పరిమళించే పుష్పాలు
పిల్లల ముఖారవిందములు
అద్భుతము బాలల లోకము
అమూల్యమైనది నిజము
కల్మషం లేని స్నేహము
అమృతంబు అనురాగము
సద్గుణశీలురు బాలలు
ప్రకాశించే భానులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# భావితరాల భవిష్యత్తు సీఎం చంద్రబాబు నాయుడే

## సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దార్శనికుడు, సంపద సృష్టికర్త, స్వర్ణాంధ్ర రథసారథి, విజన్ గల మహోన్నత నాయకుడు, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే భావితరాలకు బంగారు భవిష్యత్తు అందిస్తారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆయన కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం, పీ4 విధానంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరిక నిర్మూలన చేయాలనే సంకల్పంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా అలుపెరగని కృషి చేస్తున్న నిత్య కృషివలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ఆయన పేర్కొన్నారు.నిత్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్రాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి 75 ఏళ్ల వయస్సులో యువకుడిలా నిరంతరం శ్రమిస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వ్యవస్థలను, అప్పుల పాలైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అలాగే, ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాల కోసం, పేదరిక నిర్మూలన కోసం రాత్రిపగలు శ్రమిస్తున్న మహోన్నత నేత చంద్రబాబు. సంపన్న వర్గాలు పేదలకు సాయంచేసి, వారిని కూడా పైకి తీసుకువచ్చేందుకు పీ4 విధానాన్ని ప్రారంభించారని కేశినేని వివరించారు.ఈ విధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చేందుకు మార్గదర్శుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. అలాగే, బంగారు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు మెరుగవుతున్నాయి. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు పై ఆ భగవంతుడి చల్లని దీవెనలు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలి" అంటూ ఎంపి కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ లో దక్షిణ భారత దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకి దిక్సుచి.....

- ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పశ్చిమ నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు ఎర్రా రామారావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేటలోగల తెదేపా నాయకులు ఎమ్.ఎస్.బేగ్ కార్యలయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు అంబేద్కర్ ఆశయాలను అంది పుచ్చుకొని తూచా తప్పకుండా పాటించే మనిషని కొనియాడారు, అంబేద్కర్ ఏ ఆశయంతో రిజర్వేషన్ సాధించారో, అదేవిధంగా ఆ ఆశయాన్ని అమలు పరచడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారన్నారు.దళితులు, దళిత ఉపకులాలు మాల, మాదిగ, రెల్లి వారందరికీ సమాన ఫలాలు అందాలని మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం జరిపి విజయం సాధించారని గుర్తు చేశారు.ఈ విషయంలో ఎవరు కూడా అపోహలు చెందకుండా ప్రతిపక్షాల ఉచ్చులో పడకుండా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రోస్టర్ విధానం ద్వారా ప్రతి జిల్లాని యూనిట్ గా తీసుకొని జనాభా లెక్కల ప్రకారం ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చేశారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేశారని, దళితులు, దళిత ఉపకులాల వారందరూ కూడా చంద్రబాబు ని దైవంగా భావిస్తున్నారన్నారు.1997లో వర్గీకరణ చేసినప్పుడు రెల్లి విద్యార్థులు 12 మంది ఎంబిబిఎస్ సీట్లు పొంది ఈ రోజు డాక్టర్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఈ 30 ఏళ్ల పాటు ఆ రిజర్వేషన్ ఫలాలు లేక ఏ అవకాశాలు పొందలేదన్నారు.చంద్రబాబు ఈ రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లుగా, డీఎస్సీ నోటిఫికేషన్ ల ద్వారా టీచర్లు గాను అవకాశాలు పొందుతారని చంద్రబాబు కి ధన్యవాదాలు తెలియజేశారు.బాబు జగజ్జీవన్ రామ్ ప్రధానమంత్రిగా అయ్యే అవకాశం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల వారు అడ్డుకొని ప్రధాని కాకుండా చేశారని, ఆనాడు చంద్రబాబు నాయుడు ఉండి ఉంటే బాబు జగజ్జీవన్ రామ్ ని ప్రధానమంత్రిని చేసేవారని ఎర్రా అన్నారు. గతంలో దేశంలోనే అత్యున్నత స్థానం లోకసభ స్పీకర్ గా బాలయోగి ని, శాసనసభ స్పీకర్ గా ప్రతిభా భారతి ని నారా చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారని అన్నారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ....దార్శనికుడు, ముందు చూపు ఉన్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఎస్సీ వర్గీకరణ నిర్ణయంలో దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. కేవలం 10 నెలల పరిపాలనలోనే రాష్ట్రం అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించారని, అనేక రకాల సంక్షేమ పథకాలు శాశ్వత ప్రాతిపాదికన చేస్తున్న చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో దళితుల పట్ల వివక్ష చూపుతూ దళితులపై దమనకాండ కొనసాగించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఒక దళిత డాక్టర్ సుధాకర్ ను ఏ విధంగానైతే నువ్వు వేధించి అతని మరణానికి కారణం అయ్యావో ఈ రాష్ట్ర ప్రజలందరూ ప్రత్యక్షంగా చూశారన్నారు.వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ అయిన అనంతబాబు ఒక దళిత డ్రైవర్ ని నిర్మానుషంగా హత్య చేసి తన ఇంటికి కారులో డెలివరీ చేసిన ఘనత మీ నాయకులకి, మీ పార్టీకే చెల్లుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో దళితుల పట్ల నీచంగా ప్రవర్తించిన చరిత్ర జగన్ రెడ్డి దని, దళితులకు అండగా నిలిచి వారి సంక్షేమం, అభివృద్ధికి అండగా నిలిచిన చరిత్ర నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు.ఈ మీడియా సమావేశంలో టిడిపి ఎస్సీ నాయకులు వడ్డాది రమణ, పుట్ల గోపాలం, అరవ పెరుమాల్, కత్తి డేవిడ్, వడ్డాది నరేష్, డేవిడ్ రాజ్, రూకేష్, వినుకొండ ఏసోబ్ తదితరులు పాల్గొన్నారు.

# .ప్రజారోగ్యమే లక్ష్యంగా పాలన బాటలో కూటమి ప్రభుత్వం

## ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్ ఓ సి పత్రాలను భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి అందించారు.చిట్టినగర్ కు చెందిన గనాల శివకుమార్ 47 గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1,60,000 వేల ఎల్ ఓ సి పత్రాన్ని శనివారం అందించారు.పెజ్జోని పేటకు చెందిన గోరంట్ల జీవన్ దాస్ ఈ ఎన్ టీ చికిత్స కోసం వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి అందించారు. భవానిపురం ఔట్ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన షేక్ ఫాతిమా71 గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1 లక్ష 45 వేల ఎల్ ఓ సి పత్రాలను అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి అందించారు.త్వరితగతిన ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు దాడి అప్పారావు, దీటి ప్రభుదాస్, వేంపలి గౌరీ శంకర్, బాదర్ల శివ, దొడ్ల రాజా, గడ్డిపాటి కిరణ్, పిళ్ళ రవి, పీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## పీఎస్‌సీఎంఆర్ కాలేజ్‌లో ప్లేస్‌మెంట్ విజయోత్సవం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకొని మరింత ఉన్నతంగా ఎదగటానికి కృషి చేయాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ విజయోత్సవం పేరుతో వివిధ కంపెనీల్లో ప్లేస్‌మెంట్ వచ్చిన విద్యార్థుల అభినందన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ తమ కళాశాల కేవలం విద్యాబోధనకు మాత్రమే పరిమితం కాకుండా వారికి మంచి ఉపాధి అవకాశాలను లభించే దిశగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులకు వారివారి రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దటంతో పాటుగా ప్లేస్‌మెంట్ అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవసరమైన నైపుణ్యాలను సైతం అందిస్తున్నామని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఈ విద్యాసంవత్సరం 350 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో జాబ్‌లను పొందారన్నారు. సుమారు 95 శాతం విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకున్నారని వివరించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్ మణికంఠ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జీఎస్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అఘోరి పై చర్యలు తీసుకోవాలి- దళిత సంఘాలు

## కృష్ణాజిల్లా ఎస్పీకి ఫిర్యాదు.



**మచిలీపట్నం ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** లేడీ అఘోరి వేషం వేసుకొని శ్రీనివాస్ అనే వ్యక్తి రాజ్యాంగం, అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మచిలీపట్నం దళిత సంఘాల నాయకులు కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఫిర్యాదు చేశారు. గత రెండు రోజుల క్రితం యూట్యూబ్ ఛానల్ లైవ్ లో రాజ్యాంగం సెక్యురిజం మద్దతుదారులను, ముస్లిం, క్రిస్టియన్ల తలలు నరుకుతానంటూ తీవ్ర బూతు పదజాలంతో బహిరంగంగా దూషించడం పై దళిత ,బహుజన సంఘాలు అఘోరి పై మండిపడ్డాయి.దొంగ అఘోరి ఓ దేవాలయం ప్రాంగణంలో సెక్యూరిటీ కల్పించిన పోలీసులు అధికారులను బొచ్చు పీకుతారా అంటూ హేళనగా మాట్లాడటం పై సంఘ నాయకులు ధ్వజమెత్తారు. అఘోరి వేషంలో తీవ్ర బూతు పదాలతో సంఘ విద్రోహిక సమాజంలో అలజడ సృష్టిస్తూ, అమాయక ఆడపిల్లలను తన మాయ మాటలతో లోపరుచుకుని, సనాతన ధర్మం పేరుతో కులాల మధ్య చిచ్చు పెడుతున్న శ్రీనివాస్ అలియాస్ దొంగ అఘోరి పై చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని దళిత సంఘ నాయకులు కృష్ణాజిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో దోవ గోవర్ధన్ కృష్ణ జిల్లా మాలమహానాడు, బొమ్మిడి విజయ్ కుమార్, కోటి రామ్నాథ్ జెఎసి కన్వీనర్, పిల్లి సుబ్బారావు, కే సాగర్, పెనుమల్ల వరాల స్వామి, దండ బద్దెన కార్తికేయ, జవ్వాది రాజు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ రాజా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిఎన్టీఆర్ జిల్లా షేక్ రాజా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రతి నెల మూడో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంఘనంగా నిర్వహించారు. అందులో భాగముగా ఏప్రిల్ నెల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అనే అంశం తోప్రజాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ స్వచ్ఛ ఆంధ్రా.. స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యఅధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలికకు రోలేటర్ వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ డివిజన్ లంబాడి పేటకు చెందిన 20 ఏళ్ల దివ్యాంగ బాలిక అన్నేపాక శ్రేయకు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కూటమి నేతలతో కలిసి భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో శనివారం వీల్ చైర్ ను అందించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు.
పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న బాలిక సమస్యను 46వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు దీటీ ప్రభుదాస్ ఎన్డీఏ కార్యాలయంలో తెలియజేయగా వీల్ చైర్ మరియు రోలెటర్ ను అందచేశారు.ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు రేణుక, నాగరాజు ఎమ్మెల్యే సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమం మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ వడ్లమూడి నాగేంద్రబాబు, పువ్వాడి రాంబాబులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ అధినేతల వ్యాపార అభివృద్ధి దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల బాబురావు, నాదెండ్ల మనీ, వేద పండితులు చిమట కార్తీక్ స్వామి పాల్గొన్నారు

# అట్టహాసంగా "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర దివస్ కార్యక్రమం

● అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్
● విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"స్వర్ణాంధ్ర"–2047 సంకల్పంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా స్వచ్ఛంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా అధికారులు శనివారం ఇ- చెక్ థీమ్ కార్యక్రమాన్ని వన్ టౌన్ లోని గాంధీజీ మున్సిపల్ పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు విద్యార్థులతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ వన్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ఇ - వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయడం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ఇ- చెక్ థీమ్ ను ప్రారంభించామన్నారు. ఇ -చెక్ అంటే గ్రామీణ, మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాల్లోని ఇళ్ళు, దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రియూజ్ చేయడమని ఇందుకోసం సేకరణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈరోజు నుంచి ఇళ్లు, దుకాణాలు, నివాసాలలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను



ఇ – వ్యర్థాల సేకరణ కేంద్రాల్లో విధిగా అందించి స్వచ్ఛ ఆంధ్ర లో భాగస్వాములు కావాలన్నారు. కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ( చంటి) మాట్లాడుతూ ఇ చెక్ థీమ్ తో ఇ %-% వ్యర్థాలను సేకరించడం వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిలింగ్ చేయడం పై సీఎం చంద్రబాబు దృష్టి పెట్టారన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు విద్యార్థులు, యువత ఇ- వ్యర్థాల నిర్మూలనలో భాగస్వాములు కావాలన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ఇ -




చెక్ కార్యచరణను విజయవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మండే పూడి ఛటర్జీ, మహాదేవు అప్పాజీరావు ,పశ్చిమ డిఇఓ నాయక్, ఎం ఇ ఓ సోమశేఖర్, గాంధీ మహిళా కళాశాల చైర్మన్ కొత్త మాసు పిచ్చయ్య, గాంధీ పాఠశాల హెడ్ మాస్టర్ మల్లికార్జున రెడ్డి, వన్ ఎర్త్ వన్ లైఫ్ అడ్మిన్ ఏలూరి లీలా కుమారి, శానిటరీ ఇన్స్పెక్టర్ యోగేంద్ర, సూపర్ వైజర్లు శివరామకృష్ణ, ఒబేస్వరరావు, స్పెషల్ ఆఫీసర్ బసివి రెడ్డి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

**పరిశుభ్రత మన సంస్కృతి - ఆరోగ్యం మన సొత్తు,**



**రెడ్డిగూడెం ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి):**స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర, పరిశుభ్రత మన సంస్కృతి -ఆరోగ్యం మన సొత్తు కార్యక్రమం లో భాగంగా రెడ్డిగూడెంలో నిర్వహించిన ర్యాలీలో ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఈ-వ్యర్థాలను సరిగ్గా రీసైకిల్ చేయడంలో భాగస్వాములవాలని పిలుపునిచ్చారు. "ప్రతి విసిరిన ఈ-వ్యర్థం భూమికి భారం, మన ఆరోగ్యానికి హాని. ప్రతి సరైన రీసైక్లింగ్ చర్య భవిష్యత్‌కి బాసట, మన సమాజానికి వరం అన్నారు. ఈ-వ్యర్థాల పునర్వినియోగం ద్వారామన ఆవరణం శుభ్రంగా ఉంటే,ఆరోగ్యంగా ఉండేది మన కుటుంబమే అని ఇప్పుడే మొదలు పెడదాం -స్వచ్ఛ ఆంధ్ర సృష్టికి మన వంతు బాధ్యతను నెరవేర్చుదాం అన్నారు. ఈ కార్యక్రమం లోపలువురు కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యంగిరా హెూమం







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ వద్దున్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన రూరల్ ప్రాంతంలో ఉన్న శ్రీ దేవీ కారుమారి అమ్మన్ శక్తి పీఠంలో శనివారం ఉదయం పుణ్య దంపతులతో ప్రత్యంగిరా హెూమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హెూమం లో భక్తులు తమ కుటుంబం పేరు మీద చేయించుకున్నారు. శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి పర్యవేక్షణ లో జరిగిన హెూమం సందర్భంగా అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించగా అమ్మవారిని వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజించారు. ఈ సందర్భంగా శక్తి పీఠంలో అన్న ప్రసాద వితరణ జరిగింది.

## రోటరీ క్లబ్ విజయవాడ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళ జోళ్లు అందజేత

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సేవ చేయాలన్న తలంపుతో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ పలు కార్యక్రమాలను చేపట్టింది. దాన్లో భాగంగా విద్యాధరపురం దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి 500 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేయించి అవసరమైనటువంటి 74 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా అందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గత నెలలో పాఠశాల విద్యార్థులందరికీ మ్యాక్సీవిజన్ వారి సహకారంతో విద్యార్థులందరికీ ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు చేశారు. వీరిలో కళ్ళజోళ్ళు అవసరమైనటువంటి విద్యార్థుల వివరాలను సేకరించి వారికి శనివారం కళ్ళజోళ్లను ఉచితంగా అందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నగర అధ్యక్షులు డాక్టర్ వి శ్రీదేవి పాఠశాలలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల్లో చాలామంది తమకు కంటి సమస్యలు ఉన్నాయని కూడా తెలుసుకోకుండా అలాగే ఇబ్బంది పడుతూ ఉంటారు. వారికది కంటికి సంబంధించిన సమస్య అని కూడా తెలుసుకునే అవకాశం ఉండదు. అలాంటి విద్యార్థులకు మ్యాక్సీవిజన్ సహకారంతో రోటరీ క్లబ్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించింది. విద్యార్థులు కంటికి సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ""సర్వేంద్రియానాం నయనం ప్రధానం"" అన్నమాట ప్రకారం కంటి విలువను గుర్తించి విద్యార్థులు కంటికి ప్రమాదం జరగకుండా, కంటి చూపులో తేడా వచ్చినట్లయితే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తు అంధకారమవుతుందని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత




వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు బోర్డుపై రాసిన అక్షరాలు, తాము చదువుతున్న పుస్తకాలపై అక్షరాలు సరిగా కనపడకపోతే దూరాన్ని సరిచేసుకుని చదువుకుంటారు, కానీ అది చూపుకు సంబంధించిన సమస్యగా గుర్తించి వెంటనే తగు చికిత్స పొందాలన్నారు. అలాగే నేత్రదానం పట్ల కూడా విద్యార్థులు సరైన సమాచారాన్ని తెలుసుకొని ఉండాలని సూచించారు. విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించిన రోటరీ క్లబ్ వారికి పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళ్ళజోళ్ళు అవసరమైన విద్యార్థులందరికీ కళ్ళజోళ్ళు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డివి మురళి ప్రసాద్, రోటరీ సభ్యులు, మ్యాక్సీవిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భానుమూర్తి జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**అంబేద్కర్ భావాలను అనుసరిస్తూ, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలనే కాంక్షతో వైద్య వృత్తిని ఎంచుకొని ఎందరికో కంటికి వెలుగునిచ్చిన డాక్టర్ భానుమూర్తి జన్మదిన వేడుకలు జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా పలు ప్రాంతాలలో తన సొంత ఖర్చులతో పేదవారికి అనేక ఉచిత మెడికల్ క్యాంపులు డాక్టర్ భానుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య రంగాల్లో కంటి శాస్త్ర చికిత్స నిపుణులుగా ఎంతోమందికి కంటి చూపు ప్రసాదించి ఎనలేని కీర్తిని గడించారు. ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో మొదటిగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత, ఆర్ ఎం ఓ నిరంజన్ రావు డాక్టర్ భాను మూర్తుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ భానుమూర్తి కి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో నగరంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ - వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయాలి

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీతారామయ్య
- ఇబ్రహీంపట్నంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఈ – వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డులోని సచివాలయం వద్ద శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. విసిరిన ఈ – వ్యర్థం భూమికి భారం అని, మన ఆరోగ్యానికి హాని అన్నారు. రీసైక్లింగ్ తో భవిష్యత్ కు బాసటగా ఉంటుందన్నారు. ఈ – వ్యర్థాల పునర్వినియోగంతో మన ఆవరణ శుభ్రంగా ఉంటుందని, మన కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. అనంతరం మానవహారం, ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మెప్మా సీఎంఎం శ్రీధర్, మున్సిపల్ ఏఈ మోహ్మీ గనియా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పీసీబీ ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ పై స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు



**తిరుపతి:ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్ఘాటించిన స్వర్ణ ఆంధ్ర పథకం కింద ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ ఆంధ్ర డే"గా పాటించబడుతోంది. 2025 ఏప్రిల్ 19న నిర్వహించనున్న స్వచ్ ఆంధ్ర డే థీమ్ "ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన"ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 మరియు బ్యాటరీ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2022 పై అవగాహన కల్పించే కార్యక్రమం అమర రాజా ఎనర్జీ మొబిలిటీ లిమిటెడ్, కరకంబాడి నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆహ్వానిత సంస్థగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగింది. దీని ఉద్దేశం ఎలక్ట్రానిక్ మరియు బ్యాటరీ వ్యర్థాలను బాధ్యతాయుతంగా డంప్ చేయడం, పునఃప్రకరణ చేయడం ద్వారా పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడమే. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ నరపురెడ్డి మౌర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నుండి మురళి, రాజశేఖర్, అమర రాజా సంస్థ సి. నరసింహులు నాయుడు గార్లు మరియు తిరుపతి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల సంఘటిత బాధ్యతను ప్రతిబింబించింది. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్కమిషనర్ నరపురెడ్డి మౌర్య మాట్లాడుతూ, పరిశ్రమలలో నిర్వహించే ఈ-వేస్ట్ నిర్వహణ పద్ధతులు గృహస్థాయిలోని ఈ-వేస్ట్ సేకరణ కంటే మెరుగ్గా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ గృహస్థాయిలో ఈ-వేస్ట్ నిర్వహణను మెరుగుపర్చేందుకు కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ చర్యల్లో అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ సహకారాన్ని కోరారు. అదేవిధంగా, అమరరాజా సంస్థ చేపట్టిన ఎమిషన్స్ నెట్ జీరో లక్ష్య సాధనకు సంబంధించిన కృషిని ఆమె ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు కంపెనీ కట్టుబాటును ఆమె గుర్తించి అభినందించారు. సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్.ఎస్.ఎస్. మురళి ఈ-వేస్ట్ నిర్వాహనం తీవ్రతను వివరించగా, ఇది పర్యావరణంపై కలిగించే దుష్పరిణామాలను వివరంగా తెలియజేశారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సి. నరసింహులు నాయుడు ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం ఉత్తమ విధానాలపై మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న స్థిరత్వ (సస్టైనబిలిటీ) చర్యలను వివరించారు. ప్రత్యేకంగా 2050 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన దృష్టి సారించారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీల్లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రిల్ నెల థీమ్ 'ఈ – చెక్' లో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక కియోస్క్ ల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సునీత శర్మ తెలిపారు. గ్రామస్తులకు ఈ వ్యర్థాల సురక్షిత డిస్పోజల్ పై అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించిన వారికి పర్యావరణ హిత క్లాత్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. గుంటుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ భూక్యా కవిత అధ్యక్షత వహించారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సునీత శర్మ, ఎంఈవో సిహెచ్.పుష్పలత, ఏపీఎం శోభన్ బాబు, అంగన్ వాడీ సూపర్ వైజర్ మాధవి, పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సంధ్యారాణి, సచివాలయ సిబ్బంది, వీవోఏలు, ఎస్ హెచ్ జీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కంకిపాడు గ్రామంగా తీర్చిదిద్దుదాం.... ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు ఏప్రిల్ 19 (వార్త ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ వ్యర్థాలు, తడి చెత్త పొడి, చెత్త పై అవగాహన ర్యాలీ నిర్వహించి. చీపురు తో రోడ్లు శుభ్రం చేశారు. కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో ఈ ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు ద్వారా రీసైకిలింగ్ చేసే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ కంకిపాడు గ్రామంగా తీర్చిదిద్దుకోవడానికి గ్రామస్తులంత సహకరించాలన్నారు. ఇంటి పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం మనమందరం సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం, కోలవెన్ను వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో, పాలకవర్గ సభ్యులు, కూటమి ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్య శాల ఆధ్వర్యంలో ఇంకా ఎవరూ చేయని సేవలు

● మీ ఇంట్లోనే హార్ట్, బి.పీ,లిపిడ్ ప్రొఫైల్ , షుగర్ చెకప్ కేవలం 999/-కే!" ● ఒకే కుటుంబంలో గుండె పోటుకు ప్రాణాలు బలి ● అందుకే ఇంటివద్దకే మా సేవల బాట పట్టిన డాక్టర్ శ్రావణ్ కుమార్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తాను వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉన్నా గాని తమ బంధువులు నాలుగేళ్ల వ్యవధిలో"ఒకే ఇంట్లో - ముగ్గురు. తండ్రి, ఇద్దరు అన్నదమ్ములు గుండెపోటు కు నిండు ప్రాణాలు కోల్పోయిన సంఘటన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మరో మారు పునరావృతం కాకూడదనే లక్ష్యంగా రూ 999 లకే అన్నిరకాల వైద్య పరీక్షలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశానని ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. సంవత్సరాల వ్యవధి....తండ్రి,చిన్న కొడుకు, పెద్ద కొడుకు - హార్ట్ సమస్యతో ప్రాణాలు కోల్పోయారు. ఇది కేవలం ఒక కుటుంబం కాదు మనం అందరం తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, నిత్యం వ్యాయామం విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా బిర్యానీ బాగుందని కొన్ని పదుల కిలోమీటర్లు వెళ్లి కడుపారా ఆరగిస్తాం... గ్యాస్ బిళ్ళలు వేసుకొంటాం అది చాలతప్పు.... ఆహారపుఅలవాట్లు మన ప్రాణాలు తీస్తాయి. ప్రతి మనిషి ప్రతి రోజూ సుమారు 30 నుండి 45 నిముషాలు నడక గాని, ఈత గాని, యోగా గాని చెయ్యాలని డాక్టరు శ్రావణ్ కుమార్ సలహా ఇస్తున్నారు. గ్యాస్ ట్రబుల్ అంటూ అన్ని ఇబ్బందులకు గ్యాస్ బిళ్ళలు వాడకుండా గుండె వైద్యులను సంప్రదించాలని ఆయన సలహా ఇచ్చారు. అందుకే మీ ఇంటికే వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించి వైద్యం చేస్తామని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు అన్నీ మీ ఇంటికే, ప్రయాణం లేకుండానే.మా సేవల సమయం:ఉదయం ఉదయం 8గం. నుండి రాత్రి రాత్రి 9గం. వరకూ సేవలందిస్తున్నది: ప్రజావైద్యశాల13 ఏళ్ల విశ్వాసంతో... వేల కుటుంబాలకు హెల్త్ కేర్ అందించిన నిపుణుల బృందం.

**హెూమ్ చెక్అప్ బుకింగ్ కోసం:9989371519**

విజయవాడలో ఎక్కడైనా హెూమ్ సర్వీస్ అందుబాటులో ఉంది. ఆరోగ్యం అన్నదే అసలైన భద్రత. ముందస్తు చెకప్ చేయించుకుని మీ ప్రాణాలను, మీ కుటుంబాన్ని కాపాడుకోండి. మీ ఆరోగ్యాన్ని చూసుకోవడం మేము స్వీకరించిన బాధ్యత!" అని ఆయన భరోసా ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధి

**రోడ్ల నిర్మాణ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన కూటమి నేతలు**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వంలో రోడ్లు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తున్నాయని, అందులో భాగంగా కొండపల్లి రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు కూటమి నాయకులు. ఇందులో భాగంగా శనివారం నాడుకొండపల్లి ఖిల్లారోడ్ బొమ్మలకాలనీ శివారు ప్రాంతం 280/1 సర్వే నందు జరిగే రోడ్ల నిర్మాణ అభివృదీ శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వంలో సరైన అభివృద్ధి లేక రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్లను అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మున్సిపల్ ఏఈ మోహ్మీ గనియా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**-పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**






**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు,ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమినీ నాగరాజు),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త),ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మాచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ),కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

**ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ** తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీ సిబ్బంది జీతాలు బకాయిల పై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు,



**కీసర, దమ్మాయిగూడ, ఏప్రిల్ 19:(వార్తా ప్రభ)**దమ్మాయిగూడ మున్సిపాలిటీ సిబ్బందికిగత రెండు నెలలు గా జీతాలు రానందున సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనీ పక్కన ఉన్న నాగారం మున్సిపాలిటీ సిబ్బందికి ఫిబ్రవరి నెల జీతాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ దమ్మాయిగూడ లో మున్సిపాలిటీలు సిబ్బందికి ఎందుకు జీతాలు ఇవ్వడం లేదు అని ప్రశ్నించడం జరిగింది. వారికీ మద్దతుగా బీజేపీ నాయకులు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. దీనికి సంబంధించి సంబంధించి తక్షణమే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. లేనిపక్షంలో సోమవారం నాడు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోనాగారం మాజీ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి బి.ఎం.ఎస్ నాయకులు రాము, మోర నాగమల్లా రెడ్డి, సామల భరత్ రెడ్డి , దొంకెన రవీందర్ గౌడ్, రామిడి బాపి రెడ్డి, మహిళా మోర్చా మునిసిపల్ అధ్యక్షురాలు రోత్తమ్ ప్రశాంతి, దాసరి సరెందర్ రెడ్డి, దసారం సతీష్ కుమార్, కే కుమార్, జరిపిటి ఆంజనేయులు, తడుక కృష్ణ, సాయికృష్ణ చారీ, చక్రపాణి, ర్ సురేష్, మరియు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**దంతాలపల్లి ఏప్రిల్ 19 (వార్తా ప్రభ)** స్థానిక మండలంవేములపల్లి గ్రామంలో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన వేములపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎనగందుల బాబు తండ్రి మల్లయ్య(లెట్), వయసు: 34 సంవత్సరాలు అను వ్యక్తి తన ఇంటి వద్ద ఉన్న చెట్టు కు శనివారం ఉదయం సుమారు 2 గంటల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన తెలిపారు. అందరూ నిద్రపోతున్న సమయంలో చెట్టుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు అని తన తల్లి ఎనగందుల యశోద భర్త లేట్ మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

**గంగమ్మ కాలనీలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం**
**పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారదా**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల సెక్టార్ లోని క్రాంతినగర్ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయో గపడు తుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికా హారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టిక ఆహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

**ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న** తాను ఇక్కడికి, రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈ ప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతి నగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు కొలిశెట్టి నరేష్

## నేడు జన్మదిన శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**గ్రామీణ యువ వైద్యులు, పేదవారికి ఆపద వస్తే నేనున్నానంటూ, అభయమిస్తూ భరోసా కల్పించే గొప్ప మనసున్న వ్యక్తి కొలిశెట్టి నరేష్ జన్మదినం నేడు.. ఖమ్మం జిల్లా,ఏన్కూరు మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని, ఉచిత వైద్యాన్ని అందిస్తూన్నా కొలిశెట్టి నరేష్ ఏన్కూరు మండలంలోని కొత్త మేడిపల్లి లోని గొత్తి కోయిలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పెద్ద వైద్యులను తీసుకువచ్చి ఉచిత వైద్యాన్ని అందిస్తూ ప్రాణాలు కాపాడుతూ అత్యవసర పరిస్థితులలో పెద్ద వైద్యం నిమిత్తం ఖమ్మం లో కూడ తన సొంత ఖర్చులతో ప్రభుత్వ,ప్రైవేటు వైద్యశాలలకు పంపిస్తూ, అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడుతూ,ఎందరో పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలను ఉచితంగా ప్రథమ చికిత్స అందిస్తూ,సేవ చేస్తున్న ఉన్నతమైన వ్యక్తి కొలిశెట్టి నరేష్ అని స్థానికులు అంటున్నారు తన తల్లి,తండ్రి మాట కోసం సమాజ సేవలో ముందుకెళ్తూ నిస్సహాయక స్థితిలో ఉన్న కటిక పేద వారి, ఆకలి తీర్చడం కోసం, వారి ఆరోగ్యాలు కుదుటపడడం కోసం గత పది సంవత్సరాల నుండి గాయత్రి హెల్పింగ్ ఫౌండేషన్ ను స్థాపించి, ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతూ,కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా సోకి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరినో నేరుగా వారిని కలిసి వారికి మనోధైర్యాన్ని కల్పించి,500 మంది రోగులకు అన్నదానాలు చేసిన ఘనత కొలిశెట్టి నరేష్ అని. తన దగ్గర ఉపాధి నిమిత్తం పని చేస్తున్న 50 కుటుంబాలను హక్కున చేర్చుకుని, వారి కుటుంబాలలో వెలుగులు నింపుతూ, ఎందరికో చేయూతనందిస్తున్న కొలిశెట్టి నరేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలన్నింటినీ నెమరు వేసుకుంటున్న జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

# నేడు చేజర్లలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మంత్రి ఆనం ఆధ్వర్యంలో జరిగే వేడుకలకు తరలిరండి... ఉడత హాజరత్తయ్య**

**చేజర్ల ఏప్రిల్ 19 (వార్తాప్రభ)** నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరి రక్షకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు చేజర్ల బస్టాండ్ సర్కిల్ 20.04.2025 ఆదివారం ఉదయం 8.00 గంటలకు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుగునని ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆదేశాల మేరకు చేజర్ల మండల టిడిపి నాయకులు గొల్లపల్లి గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడతా హజరత్తయ్య తెలిపారు.మండలం పరిధిలోని తెలుగు దేశం పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు నందమూరి నారా అభిమానులు అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.అలాగే ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న అన్నా క్యాంటీన్ దగ్గర మంత్రి ఆనం సమక్షంలో జరిగే ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు చేజర్ల మండల పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని వారు కోరారు.

# అందరి పాపమును తనమీద వేసుకున్న పరిశుద్ధుడు ఏసు

**ఫాదర్ ఎలీషా**
**ఇబ్రహీంపట్నంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్దాన ర్యాలీ**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగ సందర్భంగా శనివారం ఉదయం క్రీస్తు పునరుద్దాన ర్యాలీ నిర్వహించారు.గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ మోగులూరు ఎలీషా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన కిరాతకమైన సిలువ మరణాన్ని ఏసుక్రీస్తు పొందాడని, సర్వ మానవుల పాప పరిహారార్థమై మనుషులు అందరి పాపమును తనమీద వేసుకుని, ఆయన నీతిని, పరిశుద్ధతను మనకు ఇచ్చాడని, పాపము వలన మనము పొందవలసిన శిక్షను ఆయన సిలువలో భరించాడని, చనిపోయి మూడవ దినమున తిరిగి లేస్తానని తాను చెప్పినట్లే తిరిగి పునరుద్దానుడయ్యాడని, ప్రపంచములో అత్యధికులు ఆయన దైవత్వాన్ని నమ్మి ఆయనను ఆరాధిస్తున్నారని , ఏసుక్రీస్తు మరణపు ముళ్ళు విరిచివేశాడని, మరణమును జయించి తిరిగి లేచాడని, ఈస్టర్ పండుగ ప్రపంచానికి తెలియజేస్తుందనీ, ఏసుక్రీస్తు సమాధిలో ఉన్న దేవుడు కాదు, ఆయనే సజీవుడైన దేవుడని అన్నారు .ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు సుబ్బారావు ఉపాధ్యక్షులు స్టీవెన్, సెక్రటరీ ఇస్సాకు, జాయింట్ సెక్రెటరీ సా సాల్మన్ కోశాధికారి సుభాకర్ రావు, ప్రసన్న , సామ్యూల్ షేక్ జాన్, ఇమ్మానుయేల్, ఇస్మాయిల్, అబ్రహం, రాజేంద్ర ప్రసాద్ , ఇతర పాస్టర్లు, వందలాదిమంది క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుండి , ఫెర్రీ ఆల్ఫా సెంటర్ ,ఏ కాలనీ తదితర ప్రాంతా లగుండా క్రీస్తు యేసు పునరుద్ధాన ర్యాలీ నిర్వహించారు.

# శ్రీవారి మొదటి దర్శనం భాగ్యం కల్పించిన శరభయ్య యాదవ్ విగ్రహాన్ని, పీఠంని తిరుమలలో ఏర్పాటు చేయాలి.

**వాసుదేవా యాదవ్ సేవా సంఘం**




**తిరుపతి : ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ వెంకటేశ్వర స్వామి మొదటి దర్శన భాగ్యం కలిగిన సన్నిధి గొల్ల శరభయ్యా యాదవ్ విగ్రహాన్ని మరియు శరభయ్యా యాదవ్ పీఠం తిరుమలలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మొదటి బోర్డు సమావేశం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినందుకు మొదటగా వాసుదేవా యాదవ్ సేవా సంఘం నరసింహ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవ యాదవ్ సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే విగ్రహ ప్రతిష్ట పీఠాన్ని ఏర్పాట్లకు చర్య తీసుకోగలరని రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. అలాగే నేడు తిరుమలలో అన్నమయ్య వర్ధంతి, జయంతులు ,తరిగొండ వెంగమాంబ కు స్థలం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంత ఆల్వారు కి ఆలయము మరియు మఠం అలాగే తిరుమల నంబి గారికి ఆలయము మఠము అలాగే శ్రీవారితో పాచికలాడిన మహంతువారికి మఠము పూజా కార్యక్రమాలు ఆనవాయితీగా జరుగుతున్నాయి .కానీ ఈ ప్రపంచానికి మొట్టమొదట వెంకటేశ్వర స్వామిని పుట్ట నుండి దేదీప్యమానంగా వెలిగే విధంగా చోళ రాజు వద్ద పశువుల కాపరిగా ఉంటూ శ్రీవారిని మొట్టమొదట బయటికి తీసుకు వచ్చినది శరభయ్య యాదవ్ చరిత్ర ఆధారం కలిగిన మొదటి భక్తుడు శరభయ్య వారి తర్వాతే శ్రీవారిని కొలిచిన వారే పైన ఉదహరించిన వారు కావున నిజమైన భక్తుడైన శరభయ్యా యాదవ్ కి విగ్రహాన్ని ఆవిష్కరించి పీఠం ఏర్పాటు చేసి భారత దేశంలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి న్యాయం చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి అలాగే రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వాసుదేవా యాదవ్ సేవా సంఘం తరపున కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సన్నిధి కిషోర్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, కోశాధికారి వెంకట రామచంద్ర యాదవ్ ,ఉపాధ్యక్షులు కట్టా జయరామ్ యాదవ్,, ఉల్లిపాయల ముని మేఘనాథం యాదవ్ , కార్యదర్శులు కుడితి సుబ్రహ్మణ్యం యాదవ్, చింతా రమేష్ యాదవ్ ,కార్యనిర్వహర కార్యదర్శి జల్లి తులసి యాదవ్ ,సంయుక్త కార్యదర్శి చింతాబరణి యాదవ్ , సాంకేతిక సలహా గారు బి లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - 2047 సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలసి నడవాలి

**ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ ద్వారా సర్క్యులర్ ఎకానమీలో వృద్ధి సాధ్యం**
**"ఈ-చెక్" స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం గన్నవరం నియోజకవర్గం, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామపంచాయతీ ఆవరణలో "ఈ-చెక్" స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు , జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ , రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ జిలాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నామని, ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందనీ అన్నారు.ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ, ముఖ్యంగా పొడి మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సవాళ్లను పరిష్కరించడం మరియు సరైన వ్యర్థాలను పారవేయడం మరియు రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ వ్యర్థాల సేకరణ గురించి అవగాహన కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో కూడిన వస్తువులతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారి వెంట గ్రీనరీ ఏర్పాటు చేసి గన్నవరం ముఖచిత్రం మార్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. దశాబ్ద కాలంగా గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న డంపింగ్ యార్డ్ సమస్యను ఇటీవల పరిష్కరించామని మిగిలిన గ్రామాలకు కూడా కలెక్టర్ డీకే బాలాజీ సహకారంతోఅధ్యయనం చేసి డంపింగ్ యార్డ్ సమస్య లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.








జవహర్ నగర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, భారత రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
**జవహర్ నగర్, ఏప్రిల్ 19:(వార్తా ప్రభ)**

## చంద్రాలలో ఘనంగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ






**మైలవరం,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలంలోని చంద్రాల గ్రామ పంచాయతీ నందు ఆ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రయోజనాలను తెలుపుతూ గ్రామసభ, అవగాన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం శుభదాయకమని అన్నారు.హానికరమైన వ్యర్థాలు బయటపడవేయడం ద్వారా వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే హానికారక రేడియేషన్ మరియు గ్యాస్ లను నివారించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమా న్ని చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద రావు, వార్డు మెంబర్లు,గ్రామ సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, క్లాప్ మిత్రాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరవల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** తేదీన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర .స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా వీరవల్లి గ్రామంలో హైస్కూల్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవ హారం ఏర్పడి సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు ఎలెక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీ వారికి అప్పగించాలని సర్పంచ్ శ్రీమతి పిల్లా అనిత మరియు హాజరైన గ్రామ పెద్దలు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లా అనిత.గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమావరప్రసాద్.లంక సురేంద్ర మోహన్ బెనర్జీ.కలపాల రాజబాబు.పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీనివాస్, పీ హెచ్ సి డాక్టర్, వెటర్నరీ హాస్పిటల్ సిబ్బంది, కోపరేటివ్ సీఈవో కరుణ్ మరియు సిబ్బంది.ఎంపీటీసీ సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లంక అజయ్, మాజీ సర్పంచ్ పిల్లా రామారావు, మండాదిరవీంద్ర, బుగ్గ శివ ,వంగపండు ప్రసాద్,లంక ఆనంద్,నళిని కాంత్, బాలాజీ, హెచ్ఎం మోహనకృష్ణ, అభ్యుదయ స్కూల్ హెచ్ఎం ,పంచాయతీ సెక్రటరీ సురేష్,హైస్కూల్ హెచ్ఎం శ్రీమతి నిర్మల మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు . అంగన్వాడీ టీచర్స్, డ్వాక్రా బుక్ కీపర్లు. పంచాయతీమరియు సచివాలయం సిబ్బంది.గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీల్లో ఎస్‌పిఎస్ విద్యార్థులు



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఈనెల 16వ తేది ఖేలో ఇండియా జూనియర్ ఖో ఖో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కార్యక్రమం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం విజయవాడ నందు నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో గుడివాడ ఎస్ పి ఎస్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు డి. రాకేష్, టి. తిమోతి, సాజిద్ ఖాన్, బి. జయ సూర్య తేజ క్రీడాకారులు పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు మే 4 నుండి 11 వరకు, గయ బీహార్ రాష్ట్రము నందు జరిగే ఏడవ ఖేలో ఇండియా జాతీయ స్థాయి ఖో ఖో క్రీడలలో పాల్గొనున్నారు. వీరిని కృష్ణాజిల్లా ఖో ఖో సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి అధ్యక్షులు మద్దినేని సత్యప్రసాద్ మరియు మడక ప్రసాద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శొంఠి శ్రీనివాసరావు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## బరువు తక్కువ వున్న పిల్లలకు ఆకుకూరలు, గుడ్లు అమృత ఆహారం పెట్టాలి



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ,లక్ష్మీ భార్గవి,ఏ సిడిపిఓ, నాగమణి, ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి, ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు 10వ అంగన్వాడి కేంద్రం నందు శనివారం ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పీర్ సపోర్ట్ గ్రూప్ కార్యక్రమాలు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల, తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి ఎత్తు మరియు బరువు తక్కువ ఉన్న పిల్లలకు, ఆకుకూరలు, పాలు, గుడ్లు బాలామృతం, పెట్టమని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఎంఎస్కేలు, ఏఎన్ఎంలు,ఆశాలు,లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది...

## అవగాహనతో ప్రమాదాల నివారణ -ఏడిపీఓ ఆంజనేయులు






**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** సరైన అవగాహనతో అగ్ని ప్రమాదాలు నివారించడంతో పాటు ప్రమాద తీవ్రతను సైతం తగ్గించవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (ఏడిపీఓ) జె. అంజనేయులు అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు ఆరోవ రోజు సందర్భముగా హాస్పటల్స్ నందు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించుటలో భాగముగా గుడివాడ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పిటల్ నందు అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి కరపత్రములు పంపిణీ చేశారు. ఈ క్రమంలో సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్స్ నందు సిబ్బందికి అగ్నిప్రమాదలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

**ఉచిత రక్తపరీక్ష శిబిరం....** అగ్నిమాపక వారోత్సవాలు ఆరో రోజు సందర్భంగా గుడివాడ అగ్నిమాపక కేంద్రం నందు స్టార్ ఫార్మసీ వారి స్టార్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష శిబిరము ఏర్పాటు చేయడమైనది. అగ్ని ప్రమాదాల్లో ఎదుర్కొంటున్న సిబ్బంది ఎక్కువగా ప్రోగ పీల్చడం వల్ల వారికి ముందస్తుగా ఎటువంటి అనారోగ్య సమస్య లు రాకూడదని ఉద్దేశంతో రక్త పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి శివరాం, జాన్పాల్, కీర్తి, మంజువాణి లు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అమ్మవారి ఆలయం వద్ద ఉన్న వ్యాపారులు

- భక్తులపై అధిక ధరల భారం మోపుతున్న అధికారులు...
- కొందరి అధికారులతో వ్యాపారులు కుమ్మక్కు.





**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొందరు అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి భక్తులపై అధిక ధరలు మోపారని స్థానికులు భక్తులు బహిరంగ విమర్శిస్తున్నారు. వారు మెచ్చిన వ్యాపారులకు లబ్ధి చేకూరేలా గతంలో కంటే అధిక ధరలకు భక్తులు వినియోగించు పూజా ద్రవ్యాల రేట్లు పెంచి భక్తులపై అధిక భారాన్ని మోపుతున్నారు, గతంలో కొబ్బరికాయ పూజా ద్రవాలు కలిపి 40రూపాయలకు విక్రయించుకు న్నారు.,ప్రస్తుతం 50 రూపాయలకు పెంచుతూ పాటల నిర్వహించారు. అలాగే అమ్మవారికి పాల పొంగులు నిర్వహించే కునేందుకు వినియో గించే పాలు బియ్యం బెల్లం పసుపు కుంకుమ లకు ధరలు దేవస్థానం వారు సూచించకపోవడంతో వ్యాపారులు వారి ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారు, అలాగే పొంగలకు వినియోగించు మట్టి కుండలు సైతం గత ఏడాది కంటే ధరలు పెంచి పాటదారులకు మేలు చేసే విధంగా కొందరు అధికారులు వ్యవహరించారని కొందరు పాటదారులు స్థానికులు తెలుపుతున్నారు.....

**ఆలయ ప్రాంగణంలోనే సిగరెట్.. గుట్కా విక్రయాలు :** ఆలయం వద్ద శీతల పానీయాలు విక్రయించుకునే లైసెన్స్ పొందిన వ్యాపారులు వారి దుకాణాలలో సిగరెట్లు గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న ఆలయ అధికారులు ఎవరు పట్టించుకోవడంపై భక్తులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, దేవాలయ ప్రాంగణాలలో ఆలయ నిబంధనల ప్రకారం ప్రజలకు హానికరం కలిగించే ఎటువంటి ఉత్పత్తులు విక్రయించరాదని నిబంధనలు ఉన్న ఆ దుకాణాలు వద్దే ప్రతినిత్యం ఉంటున్న అధికారులు వాటి విక్రయాలను చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై వ్యాపారులకు కొందరు అధికారులకు ఉన్న అనుబంధమే కారణమని స్థానికులు తెలుపుతున్నారు.. ఈ విషయం పై ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చుద్దాం అంటున్న గ్రామస్తులు భక్తులు..

## అన్నదానం కు రూ.15,116/-, గోసంరక్షణకు రూ.10,001/- విరాళం



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్న దానంకు కల్లి లక్ష్మణ్ సందీప్ రెడ్డి, అబ్బరాజుపాలెం గ్రామం పెద్దకూరపాడు మండలం గుంటూరు జిల్లా వాస్తవ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము అన్నదానమునకు రూ. 15.116 (పదిహేను వేల నూట పదహారు రూపాయలు ) మరియు గోసంరక్షణ నిమిత్తం రూ. 10.001 (పది వేల ఒక్క రూపాయలు) ఆలయ అధికారులకు విరాళం శనివారం అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.

## పాతిక లక్షల ఆదాయం కోల్పోయాను ఆదుకోండి

### -నిమ్మరైతు దొడ్డ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర గ్రామపంచాయతీ పరిధిలో తుఫాను ఈదురు గాలుల వలన 230 చెట్లు కూలిపోయాయని పాతిక లక్షల ఆదాయం కోల్పోయినట్లు నిమ్మ రైతు దొడ్డ వీర వెంకట సత్యనారాయణ తమ ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు ఆదాయం వచ్చే దిగుబడి నిమ్మకాయలు వచ్చేవని మరో 15 సంవత్సరాలు ఫల సాయం 25 లక్షల వరకు వచ్చేదని తమలాంటి వాళ్లను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై ఎంపీడీవో చిన్న రాట్నాలును వివరణ అడగగా సమగ్ర సమాచారం సేకరించి అగ్రికల్చర్, హార్టికల్చర్ సంబంధిత పంటల వివరాలను నష్టపరిహారం కోసం పంపినట్లు ఆయన తెలియజేశారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్న అధికారులు




**విస్సన్నపేట,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ అవగాహన ర్యాలీలో ఎంపీపీ పిఎం వనజాక్షి, ఎంపీడీవో చిన్న రాట్నాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. నూతన హంగులతో తీర్చిదిద్దిన ఏసి భవనాన్ని ఎంపీపీ పి యం వనజాక్షి రాజేష్ ప్రారంభించారు.

## బంటుమిల్లి సబ్ ట్రెజరీ కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన డి టి ఎ మోహన రావు



**కృత్తివెన్ను,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ సంచాలకులు, డి ఆర్ నేతాల. మోహన రావు బంటుమిల్లి సబ్ ట్రెజరీ కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను మరియు ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను పరిశీలించరు ఈ సందర్భంగా ఆయన, సబ్ ట్రెజరీ కార్యాలయంలో మైంటైన్ చేయుచున్న వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి చెంది బంటుమిల్లి సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బది ని అభినందించారు. మరింత జాగ్రత్తగా ఉద్యోగుల జీత భత్యాలు పెన్షన్లు లైఫ్ సర్టిఫికెట్లు చనిపోయిన ఉద్యోగుల మరియు పెన్షనర్స్ మట్టి ఖర్చులకు సంబంధించిన బిల్లులను సరి చేసుకొని పాస్ చేయవలసినదిగా పలు సూచనలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము లో భాగంగా పరిసరాలను రికార్డు రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి టీ ఎ మోహన రావు వెంట జిల్లా ఖజానా మరియు లెక్కల శాఖ అధికారి ఎస్ రవి కుమార్ బంటుమిల్లి ఎస్ టీ ఓ కే గోపీ కృష్ణ మరియు బంటుమిల్లి ఖజానా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెపాలెం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




**కృత్తివెన్ను,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర " కార్య క్రమంలో భాగంగా ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ విద్యార్థులందరిచేత "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" చేయించారు.ప్రధాన ఉపాధ్యాయుడు ఏసుపాదం మాట్లాడుతూ ఈ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో పల్లె పాలెం గ్రామ సచివాలయ సిబ్బంది జె యుగంధర్,శాంత కుమారి,మహిళా పోలీసు విజయలక్ష్మి,ఉపాధ్యాయులు విజయ్ కుమార్,యేసు బాబు, జె రాజ్య లక్ష్మీ, ఎన్ మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛభారత్




**పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు స్వచ్ఛభారత్ స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో వ్యర్థాలు సేకరించి వాటిని రీసైక్లింగ్ చేసేందుకు గ్రామ సచివాలయానికి అప్పగించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు అయిన కంప్యూటర్ విడిభాగాలు వాటర్ కూలర్ ఎల్ఈడి ట్యూబ్ లైట్ సెట్లు లాంటి వ్యర్థాలు రీ సైక్లింగ్ కోసం సేకరించారు. నిర్వాహకులను కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా బీటెక్ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్ డా. ప్రసాద్ వెలుగు సిసి శ్రీదేవి కుంచె వెంకటేశ్వరరావు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీ.సీ.ల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు "గౌతు లచ్చన్న"



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** బీసీల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు గౌతు లచ్చన్న అని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కీర్తిశేషులు గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక కాకర్ల వీధిలోని గౌతు లచ్చన్న విగ్రహానికి యలవర్తి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సంకల్పంతో వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత నాయకుడు గౌతు లచ్చన్న అని యలవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జగన్ మోహన్ రావు, వెనిగండ్ల రామకృష్ణ, దింట్యాల రాంబాబు, మరీదు రోహిణ్ కుమార్, శొంఠి అయ్యప్ప, యార్లగడ్డ సుధారాణి, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, షణ్ముఖ రెడ్డి, దేవరపల్లి కోటి, షేక్ ఇబ్రహీం, మరీదు అరుణ, షేక్ సర్కార్, ఆదినారాయణ, నాగరాజు, ప్రభాకర్, జానీ షరీఫ్, రఫీ, కాగిత శివశంకర్, కోటయ్య, మెరుగుమాల రంగారావు, మురాళ్ళ బాలాజీ, బత్తిన భద్రాచలం, అల్లంపల్లి రమణ, వసంతవాడ దుర్గారావు, నారగాని శ్రీనివాస్, మురారి అరుణ కుమారి, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ మండలం చౌటపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతినెలలో మూడవ శనివారం గ్రంథాలయంలో పరిసరాల పరిశుభ్రత మరియు వేస్ట్ మేనేజ్మెంట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమ్య, పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ, మరియు సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ నిర్వాహకుడు జి.రత్నచంద్ర, సిబ్బంది వి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యులేషన్ ప్లాన్‌ల అప్రూవల్‌కు నోటిఫికేషన్ జారీ

**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘంలో సర్క్యులేషన్ ప్లాన్స్ (1) 3వ వార్డ్ (పార్ట్), 4వ వార్డ్, 5వ వార్డ్ (పార్ట్) పరిధిలోని బొమ్మరిల్లు థియేటర్ నార్త్ సైడ్ రోడ్, కాండ్ల రామయ్య వీధి, చిన్న శివాలయం స్ట్రీట్ ఈస్టర్న్ సైడ్ రోడ్, క్రాంతి ట్రాన్స్ఫోర్ట్ రోడ్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ ఆఫీస్ రోడ్, హెచ్.పి. గ్యాస్ కంపనీ రోడ్, అద్దేపల్లి కాంప్లెక్స్ రోడ్, గౌరిశంకరపురం మరియు శ్రీరాంపురం, (2) 8 వ వార్డ్, 9 వ వార్డ్, 10 వ వార్డ్ (పార్ట్), పరిధిలోని పెద్ద వీధి, స్కావేంజెర్స్ కాలనీ, మార్కెట్ రోడ్డు(తూర్పు), సైదు, జైన్ టెంపుల్, పరవిద్యాశ్రమం రోడ్డు, కుమ్మరి చెరువు ఏరియాకు సంబంధించి సర్క్యులేషన్ ప్లాన్స్‌ను అప్రూవల్ చేయబడి నోటిఫికేషన్ జారీ చేసినట్లు మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు నోటిఫికేషన్ పై ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల గుడివాడ పురపాలక సంఘం వారికి వ్రాత పూర్వకంగా గాని ఈమెయిల్ (apuspS@gmail.com) ద్వారా గాని 7 రోజుల్లో తెలియపరచాలని ఆయన కోరారు.

## వికాస్ రెయిన్‌బోలో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే'




**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** స్థానిక సత్యనారాయణపురంలోని వికాస్ రెయిన్ బో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాఆనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న విశ్రాంత ఎం.ఇ.వో భవిరి శంకరనాధ్ పాల్గొన్నారు. సుమారు 60మంది విద్యార్థులకు సర్టిఫికేట్‌లు, పట్టాలను అందుకున్నారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరతలు కలిగిన చిన్నారులకు ట్రై సైకిల్స్, ఉపకరణాలు పంపిణి



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** విద్యాశాఖ మరియు సర్వ శిక్ష కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరతలు కలిగిన విద్యార్థులకు గుడివాడ ఏ.జీ.కే పాఠశాలలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ లు అధికారులతో కలిసి విద్యార్థులకు ట్రై సైకిల్స్ మరియు ఉపకరణాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించాలని సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.విద్యావ్యవస్థలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్రంలోని విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు అధికారులు ఎంఈఓ బాలాజీ, ఏజికే పాఠశాల ప్రిన్సిపాల్ నరసమాంబ, సర్వ శిక్ష అభియాన్ అధికారులు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఈ -వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు ఆవరోదాలు..

● ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం.. ● ఈ- వేస్ట్ సేకరణను ఉద్యమంగా చేపడదాం..
కాలుష్యాన్ని నివారిద్దాం.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్.






**విజయవాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఈ- వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ – వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, విఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. ధ్కెనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 కె.జీ.ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడ్కెపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ – వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ– వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ అంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి సహాయ ఫౌండేషన్ ఆపన్న హస్తం



**పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి 2 నెలలకు సరిపడా నిత్యావసరాలు,రైస్ బ్యాగ్ 4 వేలురూపాయలు ఆర్థిక సహాయం గూడూరు మండలం మల్లవోలు హౌసింగ్ కాలని కి చెందిన షోకత్ అలీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఇటీవల ఆయనకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు సర్జరీ లు చేశారు ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఒకరు చిన్న అతను మూడవ తరగతి పెద్ద అతను నాలుగవ తరగతి చదువుతున్నారు షోకత్ అలీ కుటుంబ పెద్దగా పోషణ చూసుకునే వ్యక్తి అనారోగ్యంతో ఉండటంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలు రైస్ బ్యాగ్ 4 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మోటేపల్లి రత్నరావు తమవంతు సహాయం అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా,మోటేపల్లి రత్నరావు రౌతుల ప్రసాద్ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు

# హనుమజ్జయంతి ఉత్సవాలకు ముహూర్త పూజ



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మే నెల 17 నుండి 22వ తేదీ వరకు జరగనున్న 24 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి శనివారం ప్రారంభ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ పితాని తారకేశ్వరరావు, చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్లు నెరుసు భూషణం,పావులూరి రామారావు,కొండేటి కనకదుర్గారావు, వీరమాచినేని సత్యప్రసాద్, మేడేపూడి రామమోహన్ రావు, సుంకర సుభాష్ చంద్రబోస్,వడ్డి వాసవీదేవి,వేగిరెడ్డి పాపారావు,మట్టా శ్రీనివాసరావు, తాడి రంగారావు, పాబోలు రత్నం అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కానుమోలు గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్లోరాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ వృక్షజాతీకిచెందిన మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానుమోలు మాజీ సర్పంచ్ తెలుగుదేశం నాయకులు దన్నే దుర్గారావు, తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు చెడుగుండి శివశంకర్, స్కూల్ టీచర్ ధనలక్ష్మి, సొసైటీ సభ్యులు సుంకర ప్రణవ్ నాయుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై వ్యర్థాలను తొలగించిన మంత్రి పార్థసారథి..

● చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణాదారులకు హితవు పలికిన మంత్రి..



**ఏలూరు/ఆగిరిపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మూడవ శనివారం సందర్భంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులతో కలిసి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి చెత్తను ట్రాక్టర్ పై వేశారు. రోడ్లపై ప్లాస్టిక్ సంచులను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం ఒక కొత్త ఆలోచనతో స్వచ్ఛందంగా కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ఈ వారం ఈ వేస్ట్ పై అవగాహన కల్పించబడుతుందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛందరం స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రజలలో పరిశుభ్రతపై స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని మురికి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 80 టన్నుల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చిందని, దానినుంచి విముక్తి కలిగించేందుకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పట్టణాల్లో ప్రజలపై చెత్త పన్ను భారం వేస్తే కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన చెప్పారు. అన్ని పట్టణాల్లో డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను ఖాళీ చేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ తాగునీరు మౌలిక సదుపాయాలకు కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని తద్వారా స్వచ్ఛంగా స్వర్ణాంధ్రను రూపుదిద్దుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పలు శాఖల ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు జాతికే గర్వకారణం సర్ధార్ గౌతులచ్ఛన్న..

● సర్ధార్ గౌతులచ్ఛన్నకు నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..



**ఆగిరిపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికోసం జీవితకాలం కృషిచేసిన చిరస్మరణీయుడు సర్ధార్ గౌతులచ్చన్న జీవితం నేటి యువతరానికి ఆదర్శమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సర్ధార్ గౌతులచ్చన్న వర్ధంతి సందర్భంగా శనివారం ఆగిరిపల్లి గ్రామంలో గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్ధార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతులచ్చన్న అని పేర్కొన్నారు. గౌతులచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్ధార్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బాంధవుడిగా, బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా గౌతులచ్చన్న నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశము శనివారం ఉదయం బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగినది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య , జాతీయ యుద్ధ నౌక మేకల రాములు యాదవ్,బి. జె.పి. నగర నేత ఉప్పల పాండు యాదవ్, "యాదవ్ భవన్" చైర్మన్ చిట్టబోయిన నందకిషోర్ యాదవ్,యాదవ నాయకులు నిరంజన్ యాదవ్,గొర్రెల పెంపకం దారుల మాజీ చైర్ పర్సన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, రాజారామ్ యాదవ్, డాక్టర్ కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్న చిత్రం
–హైదరాబాద్,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :

# అక్షయ తృతీయ సందర్భంగా కీర్తిలాల్స్ లో ప్రత్యేక ఆఫర్లు



**రాజమండ్రి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్ కు రూ.20,000 తగ్గింపు పొందవచ్చని, బంగారు ఆభరణాలపై గ్రాము కి రూ. 75 తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్ధవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు వినియోగదారులకు అందించాలన్నదే కీర్తిలాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉందన్నారు. దీని ద్వారా వినియోగదారులు విలువైన బంగారు, వజ్రాల ఆభరణాల్లో పెట్టుబడి పెట్టుతూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

# జె ఇ ఇ మెయిన్స్ లో శారదా విద్యాసంస్థలకు 56వ ర్యాంక్

● 350 మందికి ర్యాంకులు ● దేస్కాలర్లతోనే ఉత్తమ ఫలితాలు


యమ్ జయపాల్
54

**అమరావతి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్– 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజయవాడ మొగల్రాజపురం లోని శారద విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు .జాతీయ స్థాయిలో జరిగిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో శారదా విద్యాసంస్థలకు చెందిన ఎం. జైపాల్ 56 ర్యాంకుస్తాధించారు. సి .రాజేష్ నాగసాయి 515 ర్యాంకు, ఏ. దేవిశ్రీ ప్రియ 1783వ ర్యాంకు, జి. హరీష్ రాజు 20 24 ర్యాంకు, ఎన్. వి. నాగచరణ్ 9693 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా శారదా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై. రమేష్ బాబు మాట్లాడుతూ తమ విద్యార్థులు జేఇఇ మెయిన్ 20 25 ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. తమ కళాశాల కేవలం డేస్కాలర్స్ విద్యార్థులతోనే ఉత్తమ ఫలితాలను సాధించగలిగిందని ఆయన పేర్కొన్నారు. తమ విద్యాసంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు మంచిర్యాంకులు సాధించారని ఆయన వివరించారు. ఇంత తక్కువ మంది విద్యార్థులతో ఇంత మంచి ఫలితాలు సాధించటం ఆనందదాయకమని ఆయన అన్నారు. శారదా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదా దేవి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చక్కటి ప్రణాళికతో, మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో ఉత్తమ ఫలితాలు సాధించగలిగామన్నారు. కళాశాల అడ్వైజర్ ఈఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు సాధనే ధ్యేయంగా శారదా విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి కనపరిచి వెనకబడిన విద్యార్థులను గుర్తించి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించామని వివరించారు. కళాశాల జిఎం జి.వి. రావు మాట్లాడుతూ వారాంతపు, మాసాంతపు పరీక్షల నిర్వహణ, సందేహాలను నివృత్తి, పరీక్షలు ఒత్తిడి లేకుండా రాయటానికి దోహదపడుతున్నాయని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు మంచి భవిష్యత్తును రూపొందించడానికి ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, దీనికి దోహదం చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

# నాటు సారా రహిత గ్రామాలుగా మారుద్దాం



**పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ప్రతి గ్రామాన్ని నాటు సారా రహిత గ్రామాలుగా మారుద్దామని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పరసా వెంకటేశ్వరమ్మ అన్నారు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న నవోదయ 2.0 సదస్సులో భాగంగా శనివారం నాడు పెడన మండలం నందమూరు పంచాయతీ కోటవాని పాలెం గ్రామం పెడన పట్టణంలోని దక్షిణ తెలుగు పాలెం గ్రామ ప్రజలకు నాటు సారా నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ విషయంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వారు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామ సర్పంచి పరసా నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీసు అంగన్వాడి విద్యా వైద్య శాఖ కు సంబంధించిన ఉద్యోగులతో పాటు ఎస్ఐ ఎం రామసేషయ్య కూడా పాల్గొన్నారు.

# పెడనలో ఘనంగా గౌతు లచ్చన్న జయంతి



**పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** పెడన పట్టణం లోని గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు స్వాతంత్ర్య పోరాట యోధులు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న ఆశయ సాధన కమిటీ సభ్యులు బెజవాడ నాగరాజు అఖిలపక్ష కమిటీ కమిటీ ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అయన చేసిన సేవలు ఎనలేనివని పలువురు కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ నాగరాజు సిపిఐ నాయకులు కట్ట హేమ సుందర రావు పెడన టిడిపి అధ్యక్షులు యక్కల శ్యామలయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోడవరపు అప్పారావు వైసిపి నాయకులు వీరంకి నరసింహారావు జనసేన నాయకులు పత్తిపాటి జయకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షుడు మామిడి నరసింహ గుప్త మాడెం అశోక్ వడుగు బ్రహ్మయ్య లచ్చన్న అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మచిలీపట్నం-నర్సాపురం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** మచిలీపట్నం–నర్సాపురం 216 జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ అందించిన సమాచారం ప్రకారం, నారాయణపురం సమీపంలో టీవీఎస్ మోపెడ్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిని, వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అక్కడికక్కడే వారు మృతి చెందారు. ప్రమాద విషయం తెలియగానే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

# నేడు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.వి.సత్యనారాయణ



**తిరుపతి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ద్వారా తిరుపతిలో నూతన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఏర్పాటు చేయుటకు గాను ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం కోసం ఈనెల 20 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక కలశం బిల్డింగ్ దగ్గర ఉన్న అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసేందుకు నమోదు చేసుకున్న టెన్నికాయిట్ మండల సంఘాలు ఉదయం 10 గంటలకు కలశం బిల్డింగ్ వద్ద ఉన్న అను ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వద్దకు చేరుకుని ఎన్నికలలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188